క్లుప్తంగా

దుర్గమ్మకు పలువురు భక్తుల విరాళాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు పలువురు భక్తులు గురువారం విరాళాలను సమర్పించారు. అమ్మవారి నిత్యాన్నదానానికి విజయవాడ మొగల్‌రాజపురానికి చెందిన ఆకుల వెంకట కృష్ణ కిశోర్, జ్యోతి రూ. 1,00,116, గుంటూరు తాడేపల్లి ఉండవల్లికి చెందిన కొండా బాల ప్రదీప్, విజయశాంతి దంపతులు రూ. 1,00,116 విరాళాన్ని అందజేశారు. విజయవాడ భవానీపురానికి చెందిన బొచ్చు పవన్ వెంకట నాగ రాజేష్ కుటుంబం అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు రూ. 1,00,116 విరాళాన్ని అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ చైర్మన్ రాధాకృష్ణ, ఆలయ అధికారులు, అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

ప్రాణాల మీదకు తెచ్చిన చేపల వేట

చెరువులో పడి యువకుడు మృతి

షేర్‌మహ్మద్‌పేట(జగ్గయ్యపేట): చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన షేర్‌మహ్మద్‌పేటలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అడ్డరోడ్డుకు చెందిన బాణావత్ ఛత్రపతి నాయక్ (22) చేపలు పట్టే కూలీ పనికి వెళ్తుంటారు. గ్రామంలో చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి చెరువులోని చేపల వలను పైకి తీసుకువస్తుండగా బరువుకు చెరువులో పడి మునిగిపోయాడు. సమీపంలోని వారు గమనించి బయటకు తీసేలోగా అప్పటికే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిలకల్లు ఎస్‌ఐ తోట సూర్య శ్రీనివాస్ తెలిపారు.

భూగర్భ 'గరళం'!

- పారిశ్రామిక వ్యర్థాలు, పట్టణీకరణే కారణం
- ఆర్వో వాటర్ కూడా సురక్షితం కాదంటున్న నిపుణులు
- నీటిలో అధిక మొత్తంలో ఘన పదార్థాలు
- వేసవిలో నీటి పట్ల అప్రమత్తత అవసరమని సూచన

విజయవాడ నీటిలో అధికశాతం కలుషితాలు

గుణదల సమీపంలోని బుడమేరులో పేరుకుపోయిన చెత్తాచెదారం(ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడలోని భూగర్భ జలాలు క్షేమం కాదా? అవి శుద్ధి చేయకుండా తాగితే అనారోగ్యాలు తప్పవా? అంటే అవుననే సమాధానమే వస్తోంది నిపుణుల నుంచి. నగరంలోని భూగర్భ జల్లాల్లో అధిక మొత్తంలో కలుషితాలు ఉన్నట్లు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు నివేదికలు చెబుతున్నాయని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. ఇక్కడి భూగర్భ జలాల్లో కరిగి ఉన్న ఘన పదార్థాలు ఉన్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని వివరిస్తున్నారు. కర్మాగారాల నుంచి వెలువడే వ్యర్థాల కారణంగా కూడా జల కాలుష్యం ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు. పారిశ్రామిక వ్యర్థాలు, పట్టణీకరణ, థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వచ్చే బూడిద వంటివి కూడా కారణమవుతున్నాయంటున్నారు.

కాలువల కారణంగా..

ప్రస్తుతం వేసవి నేపథ్యంలో కాలువల్లో నీటి పారుదల నిలిచిపోయింది. కానీ నగరంలోని కాలువలు, బుడమేరులో మురుగునీరు చేరి కలుషితమవుతున్నాయి. అవి కూడా భూగర్భ జల కాలుష్యానికి కారణమేనని నిపుణులు అంటున్నారు. ఆర్వో ప్లాంట్లు నుంచి వచ్చేది కూడా భూగర్భ జలమేనని, వాటి నాణ్యత విషయంలో సందేశాలున్నాయని హెచ్చరిస్తున్నారు. నగరంలో ప్రస్తుతం అత్యధిక మంది ఆర్వో వాటర్ తాగుతున్నారు. వేసవిలో నీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ప్రధాన కారకాలు ఇవే..

పారిశ్రామిక ప్రాంతాల్లోని భూగర్భ జలాల్లో భారీ లోహాలు (ట్రేస్ మెటల్స్) వంటి కాలుష్య కారకాలు ఉన్నాయని, దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. పట్టణీకరణ పెరగడం వల్ల ఉపరితల, భూగర్భ జలాల నాణ్యతపై ప్రభావం పడుతుంది. థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వచ్చే బూడిద, భూగర్భ జలాల భౌతిక–రసాయన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. మురుగునీటి కాలుష్యం కూడా భూగర్భ జలాల నాణ్యతను తగ్గిస్తుంది. సర్వీసు సెంటర్‌ల నుంచి వచ్చే మురుగు నీరు, ఓపెన్ డ్రైయిన్‌ల ద్వారా బుడమేరులో కలుస్తుంది. వాటిలో బ్యాటరీ నుంచి వచ్చే మెటీరియల్, ఆయిల్స్ వంటి వాటిలో నికెల్, కాడ్మియం, జింక్ వంటివి ఉంటున్నట్లు నిర్ధారించారు. సైడు డ్రెయిన్లు, సెప్టిక్ ట్యాంకులు, అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ ద్వారా మురుగు నీరు ఇంకి భూగర్భ జలాలను కలుషితమై ఈకొలి, టైఫో బ్యాక్టీరియా వంటివి ఉంటున్నాయి.

జల కాలుష్యం వల్ల ప్రభావాలు.

- బోర్‌వెల్స్‌లో టీడీఎస్ స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల నీటి కాఠిన్యం (హార్డ్‌నెస్)పెరుగుతోంది.
- భారీ లోహాలు భూగర్భ జలాల్లో ఉండటం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి.
- తాగునీటికి, వ్యవసాయానికి ఉపయోగించే భూగర్భ జలాల నాణ్యత తగ్గిపోతుంది.

ప్రాణాంతకం కావొచ్చు..

బుడమేరు పరీవాహక ప్రాంతంతో పాటు పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు కలుషితమైనట్లు ఇటీవల పలు అధ్యయనాల్లో తేలింది. ఆ ప్రాంతంలో 60 నుంచి 80 అడుగుల్లో ఉన్న బోర్ల ద్వారా వచ్చే నీటిలో నైట్రేట్స్, నికిల్, కాడ్మియం, సీసం, జింక్ వంటివి ఉండాల్సిన పరిమాణం కంటే ఎక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. వాటితో పాటు ఈ కొలి, టైఫో బ్యాక్టీరియాలు కూడా ఉన్నాయి. ప్రజలు శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలి. లేకుంటే అనేక ప్రాణాంతక వ్యాధులు సోకవచ్చు.

– డాక్టర్ తుమ్మల శ్రీకుమార్,
పర్యావరణ నిపుణుడు

జల కాలుష్యంతో సోకే వ్యాధులివే..

- నైట్రేట్‌తో బ్లూబేబీ సిండ్రోమ్ కారణంగా పుట్టే పిల్లల గుండెల్లో రంధ్రాలు ఉండటం, పెద్ద వారిలో గుండె రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడతాయి.
- నికెల్, కాడ్మియంతో కిడ్నీ సమస్యలు తలెత్తుతాయి. కిడ్నీలు ఫెయిల్యూర్ కావచ్చు.
- సీసం కారణంగా చర్మవ్యాధులు, బ్రెయిన్‌పై ప్రభావం చూపుతాయి.
- ఈకొలి బ్యాక్టీరియా కారణంగా డయేరియా సోకుతుంది.
- టైఫో బ్యాక్టీరియాతో టైఫాయిడ్ సోకుతుంది.
- ఇతర బ్యాక్టీరియాల కారణంగా కామెర్లు సోకే అవకాశం ఉన్నట్లు అధ్యయనాల్లో తేలింది.

ఇలా చేస్తే మేలు..

- పట్టణీకరణ, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించాలి.
- థర్మల్ పవర్ ప్లాంట్లు, ఇతర పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.
- మురుగునీటి శుద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- భూగర్భ జలాల కాలుష్యంపై నిరంతర పర్యవేక్షణ, నివేదికలు రూపొందించాలి.

ముక్త్యాలలో ఏసీబీ అధికారుల విచారణ

ముక్త్యాల(జగ్గయ్యపేట): గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం ఏసీబీ ఇన్‌స్పెక్టర్ జీవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీలో రూ. ఆరు కోట్ల అవినీతి జరిగిందంటూ గ్రామానికి చెందిన యువకులు గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల పంచాయతీ కార్యాలయాల రికార్డులను పరిశీలించి, అప్పటి కార్యదర్శిని విచారించారు. ఇప్పటికే జిల్లా అధికారులు రూ. 2.90 కోట్ల అవినీతి జరిగిందని తేల్చారు. డీఎల్పీవో రాఘవన్, డెప్యూటీ ఎంపీడీవో పద్మావతి, కార్యదర్శి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. ఫిర్యాదుదారులను కూడా పిలిచి విచారించి సమాచారం తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా పెనుగంచిప్రోలు, రామవరప్పాడు గ్రామ పంచాయతీలలో కూడా అవినీతి జరిగిందనే ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఇన్నర్ రోడ్డులో కారు దగ్ధం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైవీ రావు ఇన్నర్‌రింగ్, పైపుల రోడ్డుల మధ్య ఇన్నర్‌రోడ్డులో బుధవారం రాత్రి కారు దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ రూరల్ మండలం షాబాద్ గ్రామానికి చెందిన గంధం సుబ్బారావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. సుబ్బారావు తన అవసరాల కోసం ఓ కారును కొనుగోలు చేసి వినియోగిస్తున్నాడు. బుధవారం రాత్రి కారులో సూర్యారావు పేట డోర్నకల్ రోడ్డు వెళ్లి రాత్రి 9 గంటల సమయంలో తిరుగు ప్రయాణమయ్యాడు. కారు ఇన్నర్‌రింగ్ రోడ్డులోకి వచ్చే సరికి ఇంజిన్‌లో నుంచి పొగ రావడంతో కారును రోడ్డుకు పక్కగా నిలిపాడు. కారులో నుంచి కిందకు దిగే సరికి ఒక్క సారిగా మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధం అవుతుండటంతో బాధితుడు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు.

పర్యావరణ హిత జీవనమే భావితరాలకు భద్రత

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

నగరవాసికి వస్త్ర సంచులను అందిస్తున్న కలెక్టర్, వీఎంసీ ప్రత్యేక అధికారి లక్ష్మీశ

పటమట(విజయవాడతూర్పు): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశముందని, ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన వస్త్ర సంచులను వినియోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గురువారం నిర్వహించిన నగర పర్యటనలో భాగంగా చిట్టినగర్, కొత్తపేట ప్రాంతాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. కొండ ప్రాంతంలోని ఒక దుకాణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న విషయాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వ్యాపారులతో మాట్లాడి ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. షాపునకు వచ్చిన ఒక వ్యక్తి చేతిలో ఉన్న ప్లాస్టిక్ కవరును స్వయంగా తీసుకొని, తన వద్ద ఉన్న వస్త్ర సంచిని అందజేసి అవగాహన కల్పించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ఓటింగ్‌లో పాల్గొనండి..

స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ ప్రక్రియలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్వయంగా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయించి వారి అభిప్రాయాలను నమోదు చేయించారు. జాతీయ స్థాయి ర్యాంకుల్లో విజయవాడను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

'పీఎం సూర్యఘర్' పురోగతిపై ప్రత్యేక దృష్టి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం అమలులో స్పష్టమైన పురోగతి కనిపించాల్సిందేనని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ పథకం పురోగతిపై ప్రతివారం సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. మండలాలు, డివిజన్లు, నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షించారు. ఈ పథకానికి జనరల్ కేటగిరీలో ఇప్పటివరకు 44,292 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 44,256 దరఖాస్తులకు సంబంధించి సాంకేతిక సాధ్యత పరిశీలన పారదర్శకంగా నిర్వహించామన్నారు. 37,716 దరఖాస్తులకు వెండర్లతో మ్యాప్ చేశామని, వీటిలో 6,228 దరఖాస్తులు సింక్రనైజ్ పూర్తయినట్లు అధికారులు వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సంబంధించి రూఫ్ టాప్ ఇన్‌స్టాలేషన్‌కు 35,445 మందిని తొలిదశలో గుర్తించి, దాదాపు 5 వేలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సౌర విద్యుత్ ప్రయోజనాలు చేరవేర్చే పీఎం కుసుమ్ పథకంపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ యు.హనుమయ్య, ఈఈ లు శ్రీనివాసరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకింద పడి బాలుడు దుర్మరణం

ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఆర్టీసీ బస్సు కింద పడి బాలుడు మృతి చెందిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఘటనపై బాలుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలివి.. కొత్తపేట కుమ్మరి వీధికి చెందిన మజ్జి ఇంద్రకుమార్ కుటుంబం నివాసం ఉంటోంది. ఇంద్రకుమార్ మెడికల్ షాపులో పని చేస్తుంటాడు. ఇంద్రకుమార్‌కు ఇద్దరు కుమారులు కాగా రెండో కుమారుడు అంకిత్ గిరిధర్(12) ఏడో తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో గురువారం మధ్యాహ్నం గిరిధర్ తన అన్నతో కలిసి తండ్రి వద్దకు వెళ్లి భోజనం ఇచ్చాడు. అదే సమయంలో తల్లి అక్కడికి రావడంతో పెద్ద కుమారుడు తల్లితో కలిసి మోపెడ్‌పై ఇంటికి వచ్చేశారు. ఇక గిరిధర్ సైకిల్ తీసుకుని గణపతిరావు రోడ్డుపైకి వచ్చాడు.

బస్సు చక్రాల కింద నలిగి..

గణపతిరావు రోడ్డులో కృష్ణవేణి కాంప్లెక్స్ బస్టాప్ వద్ద రోడ్డు మలుపు తిరుగుతుండగా, పంజా సెంటర్ వైపు నుంచి నెహ్రూబొమ్మ సెంటర్ వైపు వెళ్తున్న ఇబ్రహీంపట్నంకు చెందిన సర్వీసు నంబర్ 3ఏ బస్సు బాలుడిని గమనించలేదు. ఇంతలో బస్సు గిరిధర్‌ను ఢీ కొట్టగా రోడ్డుపై పడ్డాడు. బస్సు చక్రాల కింద బాలుడు నలిగిపోవడంతో తీవ్ర గాయాలై ఛాతి నుంచి భుజం వరకు, ముక్కు, మూతి నుంచి రక్తస్రావమై అక్కడిక్కడే మృతి చెందాడు. ఇంతలో బస్సులో ఉన్న వారు ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలంలో గుమిగూడి వెంటనే బాలుడిని షేక్ రాజా హాస్పిటల్‌కు తరలించారు. అయితే అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. అప్పటి వరకు తన కళ్ల ముందు కనిపించిన చిన్న కుమారుడు కొన్ని నిమిషాల లోపే విగత జీవిగా మారడంతో ఆ తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతం. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

'పది'లో ప్రతిభావంతులకు సత్కారం

మంగళగిరి టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం మంగళగిరి పరిధిలోని సీకే కన్వెన్షన్‌లో సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై 65 మంది విద్యార్థులకు రూ. 5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకం, లెదర్ బ్యాగ్, పెన్నులతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా జిల్లాలో మొదటి పది స్థానాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. లిడ్‌క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు, ఆర్‌జేడీ నాగమణి, డీఈవోలు సలీంబాషా, శ్రీనివాసరావు, రామారావు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మెన్ అండ్ ఉమెన్ చెస్ టోర్నీ

విజేతలతో అతిథులు, నిర్వాహకులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): చెస్‌ను ఆడటం వల్ల మనిషి మెదడు చురుకుదనం పెరిగి ఎల్లప్పుడు ఉత్సాహంగా ఉంటారని నెక్స్‌జెన్ సీబీఎస్‌ఈ స్కూల్ సీఈవో గౌతమి చెప్పారు. స్థానిక గుణదలలోని నెక్స్‌జెన్ సీబీఎస్‌ఈ స్కూల్ ఆవరణలో ఎన్టీఆర్ జిల్లా మెన్ అండ్ ఉమెన్ చెస్ టోర్నమెంట్ గురువారం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 52 మంది ఈ టోర్నీలో పాల్గొన్నారు. మొత్తం ఐదు రౌండ్లలో జరిగిన పోటీల్లో చెస్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలుర విభాగంలో వై.రాజేష్, ఏ.శశాంక్, టి.నిచల్, సాత్విక్ రెడ్డి, డి.రోషన్, బాలికల విభాగంలో వై.నిచ్చల, రిషిత, ఎస్‌కే అష్షన్, ఎస్.వివేకా, సౌమిక చౌదరి విజేతలుగా నిలిచారు. పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి గౌతమి హాజరై విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి పి.రేణుక మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఈ నెల 27 తేదీన చీరాలలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ మెన్ అండ్ ఉమెన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. చీఫ్ ఆర్బిటర్స్ పి.రవీంద్ర, ఏ.మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

మస్టర్ల మాయాజాలం!

దుర్గగుడిలో శానిటేషన్ మేనేజర్, సూపర్‌వైజర్‌పై వేటు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శానిటేషన్ పనులు నిర్వర్తిస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలలో గోల్‌మాల్ వ్యవహారం వెలుగుచూసింది. కార్మికుల మస్టర్లలో మాయాజాలం చేసి, కొందరికీ వేతనాలు ఇవ్వకుండా.. మరికొందరికి అధిక వేతనాలిస్తున్నట్లు గుర్తించి, మేనేజర్‌తో పాటు సూపర్‌వైజర్‌పై వేటు వేశారు.

వివరాలు ఇవి..

దేవస్థానంలో పద్మావతి హాస్పిటాలిటీస్ సంస్థ క్లీనింగ్ పనులతో పాటు ఆలయ ప్రాంగణ నిర్వహణ పనులను నిర్వహిస్తోంది. ఈ సంస్థ తరపున శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికుల మస్టర్లలో మాయాజాలం చేసిన మేనేజర్, సూపర్‌వైజర్‌లు వేతనాలను తమకు అనుకూలంగా ఉన్న వారికి బదిలీ చేసుకున్నారు. కష్టపడిన వారికి కోత విధిస్తున్నారు. అంతేకాక కొంత మంది సిబ్బందిని టార్గెట్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ విషయాలు పద్మావతి హాస్పిటాలిటీస్ యాజమాన్యానికి తెలియడంతో వారు బుధవారం ఆలయ ఈవో శీనానాయక్‌ను కలిసి విషయం చెప్పారు. ఈ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని ఈవో సూచించడంతో సదరు మేనేజర్‌తో పాటు సూపర్‌వైజర్‌ను విధుల నుంచి తొలగించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెథసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 89784 80704
వాహనము తనిఖీ కొరకు : 99204 59242

ఇ-వేలం ద్వారా వాహనములు అమ్మకం (హైపోథికేషన్)

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత వాహనముల కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనములు జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించబడినది.

ఋణగ్రహీత(ల) పేరు : మెస్సర్స్ ప్రణవ్ ప్రాజెక్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ దారపునేని నారాయణ, ద్వారకా కృష్ణ మ్యాపిల్ 122, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్స్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

వ.సం.	రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్ / కలర్	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UJ 7229	TATA PRIMA 3525.TK BSVI / DIESEL / SKOOL - YELLOW / TIPPER	SEP-2022	Rs. 19,00,000/-	Rs.1,90,000/-
2	AP 39 UJ 6479	TATA PRIMA 3525.TK E BSVI / DIESEL / SKOOL - YELLOW / TIPPER	SEP-2022	Rs. 20,40,000/-	Rs.2,04,000/-
3	AP 39 UJ 7219	TATA PRIMA 3525.TK BSVI / DIESEL / SKOOL - YELLOW / TIPPER	SEP-2022	Rs. 20,40,000/-	Rs.2,04,000/-

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: వెంగమాంబ పార్కింగ్ యార్డు, గొల్లపూడి, విజయవాడ.
ఇ-వేలం తేది మరియు సమయం : 28-05-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 27-05-2026 సా॥ 04.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/–లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనములు బదిలీ చేయుటకు సంబంధించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. తేది: 15-05-2026 నుండి తేదీ: 27-05-2026 వరకు బ్యాంకు పనివేళల యందు వాహనములు తనిఖీ చేసుకొనవచ్చును. 5) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జీఎస్‌టి & టిసిఎస్ & ఇతర ఛార్జీలు వర్తిస్తాయి. 6) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్:https://baanknet.com/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
తేది : 14-05-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెథసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: 1. శ్రీ కాపూరి సువర్ణ సత్యసాయి శివప్రసాద్, తండ్రి: కెఆర్‌ఎన్‌డి ప్రసాదరావు, 2. శ్రీమతి కాపూరి ధరణి, భర్త: కాపూరి సువర్ణ సత్యసాయి శివప్రసాద్, డోర్ నెం. 23-23-19, శివరావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా, వారు డిమాండ్ నోటీసు తేది.13-04-2022 ప్రకారం తేది.13-04-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.36,87,444/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)+ తేది.14.04.2022 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది:10-06-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

స్థిరాస్తి యజమాని పేరు: (1. శ్రీ కాపూరి సువర్ణ సత్యసాయి శివప్రసాద్, తండ్రి: కెఆర్‌ఎన్‌డి ప్రసాదావు, 2. శ్రీమతి కాపూరి ధరణి, భర్త: కాపూరి సువర్ణ సత్యసాయి శివప్రసాద్), స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ, బల్లెం వారి వీధి, డిలైట్ ఫుడ్ ప్లాజా దగ్గర, అసెస్మెంట్ నెం. 3582, ఆర్.ఎస్.నెం.82/1, డోర్ నెం. 10-16/3లోని 72.75 చ॥గ॥లు లేదా 60.8 చ॥మీ॥ల స్థల విస్తీర్ణములో 600 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి భవనము 1. శ్రీ కాపూరి సువర్ణ సత్యసాయి శివప్రసాద్, తండ్రి: కెఆర్‌ఎన్‌డి ప్రసాదరావు. 2. శ్రీమతి కాపూరి ధరణి, భర్త: కాపూరి సువర్ణ సత్యసాయి శివప్రసాద్ గారికి చెందిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5492/2015, తేది: 08-10-2015, గుణదల జెయస్‌ఆర్‌ఓ, విజయవాడ, కృష్ణా జిల్లా వారి ప్రకారం హద్దులు: తూర్పు: బండ్రెడ్డి సంధ్యాదేవి గారికి చెందిన ఆస్తి, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: ఇతరులు ఆస్తి, ఉత్తరం: రామ్మోహనరావు గారికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.26,60,000/– | ధరావత్తు : రూ.2,66,000/– | బిడ్ పెంపుదల : రూ.10,000/–

ఇ-వేలం తేదీ : 10-06-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:15-05-2026 నుండి 09-06-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 – 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
తేది: 14-05-2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Services

BUSINESS OFFER

- ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937 [HA-568]

Wanted

- అమెరికాలో డాక్టర్ కుటుంబంలోని ఒక మహిళను చూసుకోవడానికి, యూఎస్ఏ వీసా ఉన్న 40 ఏళ్ల మహిళ కావలెను. మంచి జీతం। జాగ్రత్తగా చూకోబడును. ✆ 9849320848 [B-13317164]
- విజయవాడ పరిసర ప్రాంతాల్లో జాబ్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను డ్యూటీ 8 గంటలు సంప్ర.✆ 83674 60999,83674 90999 [B-779710]
- విజయవాడ పాత ఆటోనగర్‌లోని ఆటో మొబైల్ షాపులో చేయుటకు అకౌంటెంట్ (టాలీ) 10 సం. అనుభవం గల Male అభ్యర్థులు కావలెను. ✆ 99491 64430, 8688 995 995 [B-779707]
- ప్రముఖ రియల్ ఎస్టేట్స్‌లో పని చేయుటకు లేడీ టెలీకాలర్ కావలెను. జీతం మరియు కమీషన్. సంప్రదించండి ✆ 97034 34023 [B-21]
- Data Entry Operator, Dispatch / Store Executive. Knowledge in Excel & Word. Verdant Groups, Kolavennu. ✆ 98499 74630 [B-2415]
- విజయవాడ హీరో 2 వీలర్ షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్, సర్వీస్ మేనేజర్స్ & టెక్నీషియన్స్ కావలెను. ✆ 90008 83102, 70755 82336 [O-820698]
- Wanted M.Sc.Statics to work a reputed company at Guntur. Minimum 1 to 2year Experience in Tally. Cont: 9133399257 [G-64]
- Wanted Female or Male Telecallers for Overseas Educational Consultancy, Any Exp 1year, Salary +Inc. Labbipet, Vijayawada. 9618738155. [HA-1186]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ — సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
ఎన్టీఆర్ జిల్లా : 79955 54534 | విజయవాడ సిటీ : 99122 20539 | కృష్ణాజిల్లా : 99516 02865
విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ టౌన్: 9010210386 | విజయవాడ సెంట్రల్: 9010201611 | విజయవాడ ఈస్ట్: 9505507329 | ఉయ్యూరు, కంకిపాడు: 9010577706 | గన్నవరం: 9010210382